మెయిన్

# టీ-మీడియా


సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 94
పేజీలు : 3

శనివారం 25 అక్టోబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## సీటింగ్ బస్సుకి రిజిస్ట్రేషన్ స్లీపర్‌గా మార్చి సర్వీస్

**టి మీడియా, అక్టోబర్ 24, కర్నూలు :**
జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా ఒక సీటింగ్ బస్సును స్లీపర్‌గా మార్చి సర్వీస్ నడుపడం ఈ దుర్ఘటనకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు కర్నూలు వద్ద బైక్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి బస్సు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న వ్యక్తి కూడా అక్కడికక్కడే మరణించాడు.

# విషాదం నింపిన ప్రైవేటు బస్సు



## 19 మంది సజీవదహనం

- సత్తుపల్లివాసితో సహా 27 మంది క్షేమం
- ఆరుగురు తెలంగాణ వాసులు మృతి
- తెలంగాణ ప్రభుత్వం 5లక్షలు పరిహారం

**టి మీడియా, అక్టోబర్ 24,కర్నూలు :**
ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదం తీరని విషాదాన్ని మిగిల్చింది. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేటు ఏసీ స్లీపర్ బస్సు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిబూడిదైంది. ఈ దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనం కాగా, 27 మంది ప్రయాణికులు ప్రాణాలతో బయటపడగలిగారు.

### ప్రమాదానికి దారితీసిన తీరు

కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారుజామున ఈ దుర్ఘటన జరిగింది. బస్సును ఒక బైకు బలంగా ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. బైకుకు కొంత దూరం బస్సు ఈడ్చుకెళ్లినట్లు అధికారులు తెలిపారు. ఆ క్రమంలో ఇంధన ట్యాంక్ నుంచి ఒక్కసారిగా మంటలు వచ్చి పెద్ద ఎత్తున వ్యాపించాయని తెలుస్తోంది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 43 మంది ఉన్నారు. 41 మంది ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు. ప్రయాణికుల్లో ఇద్దరు చిన్నారులు, 10 మంది మహిళలు ఉన్నారు. అర్ధరాత్రి కావడంతో చాలా మంది ప్రయాణికులు గాఢ నిద్రలో ఉన్నారు.



### మృత్యుంజయులు

మంటలు, పొగ బస్సులో వేగంగా వ్యాపించాయి. నిద్రమత్తులో నుంచి తేరుకున్న ప్రయాణికుల్లో చాలా మంది ఏం జరుగుతోందో తెలుసుకునేలోపే పరిస్థితి చేయి దాటిపోయింది. అత్యవసర ద్వారం (ఎమర్జెన్సీ డోర్) తెరుచుకోకపోవడంతో, కొందరు ప్రయాణికులు తమ ప్రాణాలనురక్షించుకోవడానికి సాహసం చేశారు.

### ప్రమాదం నుండి బైట పడిన వారు

ఎం.సత్యనారాయణ27), సత్తుపల్లి, ఖమ్మం జిల్లా, జయసూర్య(24), మియాపూర్, హైదరాబాద్, నవీన్‌కుమార్ (26), హయత్‌నగర్, హైదరాబాద్, సరస్వతీ హారిక(30), బెంగళూరు, నీలకుర్తిరమేశ్(36), కొత్తపేట,నెల్లూరు జిల్లా, నీలకుర్తిరమేశ్ భార్యశ్రీలక్ష్మి, నీలకుర్తిరమేశ్ కుమార్తెజస్విత, నీలకుర్తిరమేశ్ కుమారుడు అభిర ,కాపర్ అశోక్(27), నెల్లూరు, శ్రీహర్ష(25), నెల్లూరు, కీర్తి(28), ఎస్ఆర్‌నగర్, హైదరాబాద్, వేణుగోపాల్‌రెడ్డి (24), ఎం.జి.రామారెడ్డి, సుబ్రహ్మణ్యం, అశ్విన్‌రెడ్డి,ఆకాష్ (24),జయంత్ కుశ్వాల్,పంకజ్ ప్రజాపతి,గుణ సాయి, శివ, గ్లోరియా ఎల్సా సామ్. సహాయక చర్యలు, దర్యాప్తు: ప్రమాదం జరిగిన వెంటనే కిటికీలు పగలగొట్టి, అత్యవసర ద్వారం ద్వారా బయటపడిన ప్రయాణికులు 21 మంది స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చినా, అప్పటికే బస్సు పూర్తిగా కాలిపోయింది. ఈ దారుణ ఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.


మృతి చెందిన ద్విచక్రవాహనదారుడు శివశంకర్

### తెలంగాణ పౌరులకు రూ.5 లక్షల పరిహారం

కర్నూలు బస్సు ప్రమాదంలో మరణించిన తెలంగాణ వాసులకు పరిహారం,మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వంప్రమాదంలో మరణించిన తెలంగాణ పౌరులకు రూ.5 లక్షల పరిహారం గాయపడిన వారికి రూ.2 లక్షల ఆర్థికసాయం ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్న మంత్రి పొన్నం



### డ్రైవర్ పరారీలో, మరో డ్రైవర్ అదుపులో

ప్రమాదానికి గురైన బస్సులో ప్రధాన డ్రైవర్ కనిపించడం లేదని డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. మరో డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బస్సు డ్రైవర్లు శివనారాయణ, లక్ష్మయ్యలుగా గుర్తించారు. ఘటనపై పూర్తి దర్యాప్తు కొనసాగుతోంది.


### యాదాద్రి జిల్లా యువతి మృతి

గుండాల మండలం వస్తకొండూరు చెందిన అనూష మృతి.బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న అనూష,దీపావళికి స్వగ్రామం వచ్చి రాత్రి బెంగళూరుకు బయల్దేరిన అనూషరాత్రి ఖైరతాబాద్‌లో ట్రావెల్స్ బస్సు ఎక్కిన అనూష. అనూష మృతిచెందడంతో కన్నీరు మున్నీరవుతున్న తల్లిదండ్రులు.

## ప్రమాదంపై 16 బృందాలతో దర్యాప్తు

- హెూం మంత్రి అనిత

**టి మీడియా, అక్టోబర్ 24,కర్నూలు:**



కర్నూలులో బస్సు ప్రమాదం జరగడం భాదాకరమని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. కర్నూలు వ్యాస్ ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ 44 మంది ప్రయాణిస్తున్న బస్సు అగ్ని ప్రమాదానికి గురైందని తెలిపారు. ఈ ప్రమాదంలో 17 మంచి పెద్దవారు, ఇద్దరు చిన్న పిల్లలు మృతి చెందారని తెలిపారు. అలానే మృతుల్లో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఉన్నారని అన్నారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయని, చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని మంత్రి అనిత అన్నారు.నిందితులు అందరిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇప్పటికే పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు మంత్రి తెలిపారు. బస్సుకు ఆలిండియా పర్మిట్, ఫిట్‌నెస్ పత్రాలు ఉన్నాయని అన్నారు. ఇకపై ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, అలానే ప్రమాద ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ వేస్తామని తెలిపారు. ఉన్నతస్థాయి కమిటీలో పోలీసు, రవాణా, రెవెన్యూశాఖ అధికారులు ఉంటారని వివరించారు. రాత్రి ప్రయాణించే ప్రైవేట్ బస్సుల్లో మంటలు అంటుకునే పదార్థాలు ఎక్కువ ఉంటాయని వెల్లడించారు. ప్రమాదం జరిగిన వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించిందని ఇంకా సీఎం, డీజీపీ, ఉన్నతాధికారులంతా వెంటనే వివరాలు ఆరా తీశారని మంత్రి అన్నారు.39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నవాళ్లు, ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఉన్నారు. 23 మంది పెద్దవాళ్లు, ఇద్దరు పిల్లలు, ఇద్దరు డ్రైవర్లు మొత్తం 27 మంది ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. వారిలో 9 మందికి ప్రస్తుతం వైద్యం జరుగుతోంది.

పెద్దవాళ్లు, పిల్లలతో కలిపి మొత్తం 19 మంది మృతి చెందారు. ఇందులో ఆరుగురు ఏపీకి చెందినవారు ఉండగా, తెలంగాణ నుంచి ఆరుగురు, ఒడిశా నుంచి ఒకరు, బిహార్ నుంచి ఒకరు, తమిళనాడు నుంచి ఇద్దరు, మరో ఇద్దరు కర్ణాటకుు నుంచి ఉన్నారు. వీరు కాక ఒక గుర్తుతెలియని మృతదేహం ఉంది." -అనిత, హెూం మంత్రి

### భవిష్యత్తులో జరగకుండా చర్యలు

రాత్రి సమయంలో ప్రమాదం జరగడంతో ఎక్కువ ప్రాణ నష్టం జరిగిందని, ఇకపై ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత తెలిపారు. మృతి చెందిన వారిలో ఏపీకి చెందిన మృతుల కు 5 లక్షల రూపాయలు, క్షతగాత్రులకు 2 లక్షల ం ా ఎ ా య ు ల ు నష్టపరిహారం ప్రకటి ంచారు. ఈ ప్రమా దంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని మంత్రి అనిత తెలిపారు. ఈ సమావేశంలో డిజీపీ హారీష్ గుప్తా పాల్గొన్నారు.

## గుట్కా మరకలను శుభ్రం చేయడానికి రూ.1,200 కోట్లు

- రైల్వేశాఖకు భారీ నష్టం

**టి మీడియా, అక్టోబర్ 24, ఢిల్లీ బ్యూరో:**



భారతీయ రైల్వేలు తన రైళ్లు, ప్లాట్‌ఫామ్‌లను శుభ్రం చేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తుంది. కానీ, ప్రయాణీకులుగా కొందరు మనుషులు బాగుపడకపోతే.. ఈ లక్ష్యం ఎప్పటికీ సాధ్యం కాదు. ఎందుకంటే.. రైల్వేలు ప్రతి సంవత్సరం రైళ్లు, ప్లాట్‌ఫామ్‌ల నుండి పాన్ మసాలా, గుట్కా మరకలను శుభ్రం చేయడానికి ఖర్చు చేసే డబ్బును వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను నిర్మించడానికి ఉపయోగించవచ్చని తెలిస్తే మీరు షాక్ అవుతారు. అవును మీరు విన్నది నిజమే..ప్రయాణీకులు చేసే ఆ ఒక్క తప్పు నుండి

మిగతా 2లో..

## కర్నూలు బస్సు ఘటనపై దిగ్బ్రాంతి వ్యక్తం చేసిన ముర్ము, మోదీ

**టి మీడియా, అక్టోబర్ 24,కర్నూలు :**
కర్నూలు జిల్లాలో ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఘోర ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఇక, ఈ ఘటనపై ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆయన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలన్నారు.

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్రపతి, ప్రధాని

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్రపతి ముర్ము విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ విపత్కర సమయంలో నా ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని మోదీ అన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. పీఎం రిలీఫ్ ఫండ్ కింద మృతుల క ు ట ు ం బా ల క ు రూ. 2లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.



క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు.

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనను దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎం దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. సీఎస్‌తో పాటు ఇతర అధికారులతో సీఎం మాట్లాడి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఉన్నత స్థాయి యంత్రాంగమంతా ఘటనాస్థలికి వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు. క్షతగాత్రులు, బాధితులకు అవసరమైన సహకారం అందించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. మృతుల సంఖ్య పెరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు : పవన్**
కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందని చెప్పారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## ప్రైవేటు ట్రావెల్స్‌కి మంత్రి హెచ్చరికలు

- మూడు రాష్ట్రాల మంత్రులు భేటీ
- ప్రమాదంపై పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి

**టి మీడియా, అక్టోబర్ 24,హైదరాబాద్ బ్యూరో:**
మూడు రాష్ట్రాల మంత్రులు, అధికారులతో సమావేశం : బస్సు ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు వచ్చాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. వాహనాలు వేగ నియంత్రణ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బస్సుల ప్రమాణాలపై రవాణాశాఖ చెక్?పోస్టులు పెడితే తెలంగాణ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందని ఆరోపణలు చేస్తున్నారని, వాటిని తీసేస్తేనే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ప్రమాదం జరిగిన బస్సు వేరే రాష్ట్రంలో రిజిస్ట్రేషన్? చేసుకొని హైదరాబాద్?, బెంగళూరులో తిరుగుతోందని చెప్పారు.

**బస్సుల మధ్య అనారోగ్యకరమైన పోటీ**
తాను వేధించాలని చూడలేదని, ప్రజల ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రభుత్వం చేసే యాక్షన్? ప్లాన్? అని ప్రైవేటు ట్రావెల్స్? యాజమాన్యాలను మంత్రి పొన్నం ప్రభాకర్? హెచ్చరించారు. వాస్తవానికి హైదరాబాద్

మిగతా 3లో..



## మద్యం షాపులకు 95,137 దరఖాస్తులు

**టి మీడియా, అక్టోబర్ 24, హైదరాబాద్ :**




తెలంగాణలోని 2620 మద్యం షాపులకు 95,137 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. గురువారం ఒక్కరోజే 4822 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. బీసీ బంద్, పబ్లిక్ ట్రాన్స్‌ఫోర్టు బస్సులు నడువక పోవడం, కొన్ని చోట్ల బ్యాంకులు పని చేయక పోవడం లాంటి ఘటనలను దృష్టి ఉంచుకొని ఎక్సైజ్ శాఖ మద్యం షాపులకు దరఖాస్తుల గడవు ఈ నెల 23 వరకు పొడగించిన విషయం తెలిసిందే.ఇక రంగారెడ్డి డివిజన్‌లో అత్యధికంగా 29,420 దరఖాస్తులు రాగా, అదిలాబాద్ డివిజన్‌లో అత్యల్పంగా 4154 దరఖాస్తులు వచ్చాయి. మద్యం దుకాణాలకు ఈ నెల 27వ తేదీన డ్రా నిర్వహించనున్నారు. 27న ఉదయం 11 గంటలకు కలెక్టర్ల సమక్షంలో మద్యం షాపులకు డ్రా తీయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఆదిలాబాద్ పరిధిలో 771, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో 680, మంచిర్యాలలో 1712, నిర్మల్‌లో 991, హైదరాబాద్‌లో 3201, సికింద్రాబాద్‌లో 3022, జగిత్యాలలో 1966, కరీంనగర్‌లో 2730, పెద్దపల్లిలో 1507, రాజన్న సిరిసిల్లలో 1381, ఖమ్మంలో 4430, కొత్తగూడెంలో 3922, జోగులాంబ గద్వాలలో 774, మహబూబ్‌నగర్‌లో 2487, నాగర్‌కర్నూల్‌లో 1518, వనపర్తిలో 757, మెదక్‌లో 1420, సంగారెడ్డిలో 4432, సిద్దిపేట్‌లో 2782, నల్లగొండలో 4906, సూర్యాపేట్‌లో 2771, యాదాద్రి భువనగిరిలో 2776, కామారెడ్డిలో 1502, నిజామాబాద్‌లో 2786, మల్కాజిగిరిలో 5168, మేడ్చల్‌లో 6063, సరూర్‌నగర్‌లో 7845, శంషాబాద్‌లో 8536, వికారాబాద్‌లో 1808, జనగామలో 1697, జయంశంకర్ భూపాలపల్లిలో 1863, మహబూబబాద్‌లో 1800, వరంగల్ రూరల్‌లో 1958, వరంగల్ అర్బన్‌లో 3175 మొత్తంగా 95,137 దరఖాస్తులు వచ్చాయి.

# బస్సు ప్రమాదం

## ఒకే కుటుంబానికి చెందిన నలుగురి మృతి

**టి మీడియా, అక్టోబర్ 24,కర్నూలు :**

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదం ఆ కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. ఈ ఘటనలో నెల్లూరు జిల్లాలోని వింజమూరు మండలం గొల్లవారిపల్లిలోని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించడం అందరినీ కలచివేసింది. గొల్ల రమేశ్ సహా నలుగురు కుటుంబ సభ్యులు మృతి చెందినట్లుగా బంధువులు వివరించారు. ఈ ప్రమాద ఘటనలో గొల్ల రమేశ్ (35), అనూష (30), మన్విత (10), మనీశ్ (12) మృతి చెందినట్లుగా తెలిపారు. సమాచారమందుకున్న బంధువులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు.



**హెల్ప్‌లైన్ నంబర్ల ఏర్పాటు**

హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న బస్సు ప్రమాదంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. వెంటనే అవసరమైన చర్యలను చేపట్టింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ఆదేశాలతో బాధిత కుటుంబాలకు సహాయం అందించేందుకు హెల్ప్‌లైన్ సెంటర్?ను ఏర్పాటు చేసింది. గద్వాల్? కలెక్టరేట్?లో కంట్రోల్? రూంను ఏర్పాటు చేశారు. బస్సు ప్రమాద ఘటనలో 11 మంది మృతదేహాలను వెలికితీసినట్లు కలెక్టర్ సిరి వెల్లడించారు. ద్విచక్ర వాహనం పూర్తిగా బస్సు కిందికి వెళ్లిపోయిందని ఆమె వివరించారు. ఈ ప్రమాదానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం పలు కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు.

**బైక్ ఢీకొనడం వల్లే ప్రమాదం**

బస్సు ప్రయాణికుల్లో 39 మంది పెద్దలు, ఇద్దరు పిల్లలు ఉన్నట్లుగా డీఐజీ కోయ ప్రవీణ్ వెల్లడించారు. సురక్షితంగా ఉన్న 19 మందిని గుర్తించామని ఆయన తెలిపారు. వారికి హాస్పిటల్?లో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు గాఢ నిద్రలో ఉండటంతో తేరుకునేలోపు బస్సు దగ్ధమైందని కోయ ప్రవీణ్ వివరించారు. ప్రధాన డ్రైవర్ కనిపించట్లేదని, మరో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లుగా ఆయన చెప్పారు. బస్సు డీజిల్ ట్యాంకర్ దెబ్బతినలేదని వివరించారు. బైక్ ఢీకొని మంటలు చెలరేగడం వల్లే ప్రమాదం జరిగినట్లుగా ఆయన పేర్కొన్నారు.

**బస్సు ఎక్కిన ముగ్గురు సెల్?ఫోన్లు స్విచ్ఛాఫ్**

కర్నూలులో జరిగిన ఘోర బస్సు ప్రమాదం ప్రతి ఒక్కరినీ తీవ్రంగా కలిచివేస్తోంది. హైదరాబాద్? నగరం నుంచి పలువురు ప్రయాణికులు బెంగళూరు వెళ్లారు. సూరారంలో ఇద్దరు, జేఎన్‌టీయూ వద్ద 3 ప్రయాణికులు బస్సు ఎక్కారు. సూరారం వద్ద ఎక్కిన గుణసాయి అనే వ్యక్తి కిటికీలోంచి దూకి సురక్షితంగా బయటపడగా మరో వ్యక్తి ప్రశాంత్ సెల్?ఫోన్ సిచ్ఛాఫ్ వస్తోంది. జేఎన్‌టీయూ వద్ద ఎక్కిన ముగ్గురిలో ఒకరు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడగా మరో ఇద్దరి ఫోన్లు స్విచ్ఛాఫ్ వస్తున్నాయి.

**ప్రమాదానికి గురైన బస్సుపై 16 చలాన్లు**

ఈ ప్రమాదానికి గురైన బస్సుపై తెలంగాణ రాష్ట్రంలో 16 చలాన్లు ఉన్నట్లుగా తెలిసింది. రూ.23,120 ఫైన్లు పెండింగ్‌లో ఉన్నాయి. 2024 జనవరి 27వ తేదీ నుంచి 2025 అక్టోబరు 9 వరకు ఈ బస్సు 16 సార్లు ట్రాఫిక్ రూల్స్?ను ఉల్లంఘించినట్లుగా తెలిసింది. ఈ బస్సు 9 సార్లు నో ఎంట్రీ జోన్‌లోకి ప్రవేశించడంతో ఫైన్?లు పడ్డాయి. హైస్పీడ్, డేంజరస్ డ్రైవింగ్ ఉల్లంఘనలపైనా చలాన్లు పడినట్లుగా సమాచారం.

**బస్సు ఫిట్‌గానే ఉంది**

ప్రమాదానికి గురైన బస్సు డి డి 01 %చీ%9490 నంబరుతో రిజిస్టర్ అయినట్లుగా ఆంధ్రప్రదేశ్? రవాణా శాఖ తెలిపింది. ఈ బస్సు ఫిట్‌గానే ఉందని, బైక్‌ను బలంగా ఢీకొట్టడం వల్లే బస్సులో మంటలు వచ్చాయని వెల్లడించింది. కావేరి ట్రావెల్స్ పేరిట రిజిస్ట్రేషన్ చేసి బస్సు నడుపుతున్నారని రవాణాశాఖ తెలిపింది.'2018 మే 2వ తేదీన బస్సును డామన్ దయ్యూలో రిజిస్ట్రేషన్ చేశారు. ఈ బస్సుకు 2030 ఏప్రిల్ 30వ తేదీ వరకు టూరిస్ట్ పర్మిట్ జారీ అయ్యింది. కర్నూలులో ప్రమాదానికి గురైన బస్సు ఫిట్‌గానే ఉంది. 2027 మార్చి 31వ తేదీ వరకు ఫిట్‌నెట్ ఉంది. 2026 ఏప్రిల్ 20 వరకు బస్సుకు బీమా(ఇన్సూరెన్స్) ఉంది. బైక్‌ను బలంగా ఢీనడం వల్లే బస్సులో మంటలు వ్యాపించాయి. అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేస్తున్నాం. దర్యాప్తు నివేదిక మేరకు భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతాం' అని రవాణా శాఖ పేర్కొంది.



## ఇందిరమ్మ ఇంటి భూమి పూజ

**టీ మీడియా,అక్టోబర్24,ఎండపల్లి:**

మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిసిసి డెలిగేట్స్ తాటిపర్తి శైలేందర్ రెడ్డిశుక్రవారం మండలంలోని గోడిషెల పేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారుడు నక్క రజనీకాంత్ ఇంటికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శైలందర్ రెడ్డి మాట్లాడుతూ. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి ప్రత్యేకమైన చొరవ తీసుకుంటున్నారు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గుండాటి జితేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పుదారి రమేష్ కొంగల జగదీశ్వర్ రెడ్డి అనుమాండ్ల మంజుల మార్కెట్ కమిటీ డైరెక్టర్ హరీష్ గోపు పోచయ్య బాలసాని మల్లేశం గాజుల విజయ్ గెల్లు శ్రీనివాస్ వెంకటస్వామి శ్రీనివాస్ వినోద్ హరీష్ సంతోష్ రాజయ్య సాయి కొమురయ్య రవి లక్ష్మణ్ బుచ్చయ్య మధుకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మ్యాట్రి'మనీ' మోసాలు

- పెళ్లి కోసం ఎదురు చూసే వారే టార్గెట్

**టి మీడియా, అక్టోబర్ 24,హైదరాబాద్ బ్యూరో :**

గత కొంతకాలంగా ఆన్?లైన్?లో పెట్టుబడులు, ట్రేడింగులు, బెట్టింగులు అంటూ మోసాలు చేశారు. రోజు రోజుకీ ఈ తరహా మోసాలు ఎక్కువ అవుతున్నాయి. కాగా నేరగాళ్లు ఇప్పుడు మరో కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. పెళ్లి చేసుకుంటాం అని నమ్మించి చివరకు డబ్బులు దోచుకుని మాయమవుతున్నారు. ఇటీవలి కాలంలో మ్యాట్రిమోనీ మోసాల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాలకు చెందిన పాత నేరస్థులే ఈ మోసాలు చేస్తుండగా తాజాగా సైబర్ నేరగాళ్లు వీరికి తోడయ్యారు.




**మంచి సంబంధం చేజారిపోవద్దు**

ముందుగా వీరు మాటలతో మభ్యపెడతారు. పెళ్లి సంబంధాల కోసం ఎదురు చూసే తల్లిదండ్రులు వధువు లేదా వరుడి గురించి ఏ చిన్న సమాచారం వచ్చినా ఆరా తీస్తుంటారు. మంచి సంబంధం చేజారిపోవద్దనే ఉద్దేశంతో తొందర పెడుతుంటారు. ఫొటో, ప్రొఫైల్?లో ప్రాథమిక వివరాలు చూసి మంచివారనే భావనతో ప్రజలు వీరిని సంప్రదించి చివరికి మోసపోతున్నారు.

**ఆలోచనలు కలిశాయంటూ మాయ మాటలు**

అబ్బాయి విదేశాల్లో ఐటీ, వైద్య వృత్తిలో ఉన్నామని వారు చెబుతారు. కొన్ని నెలల్లో భారత్?కు వచ్చాక పెళ్లి చేసుకుందామని అమ్మాయిల్ని నమ్మిస్తారు. ఆపై ఫోన్? నంబర్లు తీసుకుంటారు. అచ్చం ఒకే వృత్తిలో ఉన్నామని ఆలోచనలు కలిశాయని నకిలీ ఫొటోలు పంపిస్తూ అనుమానం రాకుండా మభ్యపెడుతారు. డబ్బు ఖర్చు పెడుతూ పుట్టిన రోజున వివిధ సందర్భాల్లో బహుమతులు పంపిస్తూ నమ్మకం పొందుతారు. యువతులు దగ్గరైనట్లు భావించాక అత్యవసరం, ఇతర కారణాలతో డబ్బు వసూలు చేస్తారు.

**ఒక్కొక్కరి నుంచి రూ.లక్షల్లో వసూలు**

ఇటీవల హైదరాబాద్ జూబ్లీహిల్స్?కు చెందిన ఓ వైద్యురాలు మ్యాట్రిమోనీ మోసంలో రూ. 10 లక్షలు పోగొట్టుకున్నారు. విచారణ జరిపిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో 24 మంది మహిళలను ఇదే తరహాలో మోసగించినట్లు తేలింది. సికింద్రాబాద్?కు చెందిన ఇద్దరు మహిళలు 50 మందికి పైగా పురుషులను మోసగించారు.

**పాకిస్థాన్ మోడల్ ఫొటోతో మోసం**

హైదరాబాద్ పాతబస్తీకి చెందిన ఓ యువకుడు పెళ్లి సంబంధం కోసం ఒక మ్యాట్రిమోనీ వేదికలో వెతికాడు. అందమైన యువతి ఫొటో ఉన్న ప్రొఫైల్?ను చూసి మెసేజ్? పంపాడు. అవతలి నుంచి రిప్లై వచ్చింది. పెళ్లికి సిద్ధమని చెప్పి తల్లి అనారోగ్యంతో ఉందని వైద్యం కోసం డబ్బు అవసరమంటూ బాధితుడి నుంచి రూ.25 లక్షలు వసూలు చేసింది. పదే పదే ఏదో కారణంతో డబ్బు అడగడంతో యువకుడిని అనుమానమొచ్చి ఆరా తీయగా అది మోసమని తేలింది. పాకిస్థాన్? మోడల్ ఫొటోతో ఓ మహిళ మరొకరితో కలిసి ఇలా చేసినట్లు తేలింది.

# రిజిస్ట్రేషన్ ఎక్కడో.. తిరిగేది ఇంకెక్కడో

- పెరిగిపోతున్న ప్రైవేట్ ట్రావెల్స్ ఆగడాలు

**టి మీడియా, అక్టోబర్ 24,హైదరాబాద్:**

రాష్ట్రంలో ప్రైవేటు బస్సుల ఆగడాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఫిట్‌నెస్ ఉండదు. ఇన్సూరెన్స్ ఉండదు. పొల్యూషన్ సర్టిఫికెట్ అసలే ఉండదు. ఎక్కడో రిజిస్ట్రేషన్ అవుతాయి. మరెక్కడో తిరుగుతాయి. అనుమతి పొందేది ఒకరూట్‌లో అయితే తిప్పేది మరో రూట్‌లో. అనుభవం లేని డ్రైవర్లు. స్టేజ్ క్యారియర్లుగా తిప్పుతూ అడ్డగోలుగా దోచుకుంటారు. ఇక పండుగలప్పుడు టికెట్ల ధరలు చెప్పాల్సిన పనేలేదు. నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నా రవాణా శాఖ అధికారులు కానీ, ప్రభుత్వాలు కానీ పట్టించుకోవు. పండుగల పూట తప్ప ప్రైవేటు బస్సులను తనిఖీ చేసే మానుడే ఉండదు. ప్రమాదాలు జరిగినప్పుడు నానా హంగామా చేసి, జనాలు మరిచిపోయిన తర్వాత ఇదంతా షరా మామూలే నని మిన్నకుండిపోతారు. తాజాగా కర్నూలు జరిగిన ప్రైవేటు బస్సు కాలిబూడిదైన ఘటన దీనికి మంచి ఉదాహరణ. హైదరాబాద్, బెంగళూరు మధ్య నడుస్తున్న ఓల్వో స్లీపర్ బస్సు కావేరి ట్రావెల్స్ పేరుతో వేమూరి వినోద్ కుమార్ వ్యక్తి నడుపుతున్నారు. దీనిని దయ్యూ డామన్‌లో రిజిస్టర్ చేయించారు. ఆ తర్వాత ఒడిశాలోని రాయగడ ఆర్టీవోకి బదిలీ చేసి ఆల్ఇండియా ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ పొందారు. నడిపేది మాత్రం బెంగళూరు, హైదరాబాద్ మార్గంలో. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను ఎక్కడో రిజిస్టర్ చేయడం, మరెక్కడో నడపడం అనేది పెద్ద దందా!. మన దగ్గర నిబంధనలు అనుమతించని బస్సులు వేరే రాష్ట్రాల్లో అనుమతి పొంది.. ఇక్కడికి తీసుకొచ్చి నడుపుతూ ఉంటారు. రవాణా శాఖ కళ్లు మూసుకున్నంత కాలం ఇవి ఇలాగే జరుతూనే ఉంటాయి. ఇంకెందరో అమాయకులు ప్రాణాలు కోల్పోతూనే ఉంటారు.



## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత హర్షనీయం

- మాజీ వైస్ ఎంపీపీ మామిడిపల్లి విజయ ప్రసాద్

**టీ మీడియా,అక్టోబర్ 24 ,వెల్గటూర్:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేయడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు,ఉమ్మడి వెల్గటూర్ మాజీ వైస్ ఎంపిపి మామిడిపల్లి విజయ ప్రసాద్ అన్నారు. 2018 పంచాయతీ రాజ్ చట్టం లోని సెక్షన్ 21,3,ను సవరించే ఆర్డినెన్స్ పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్డినేన్స్ మీద సంతకం చేసి,క్యాబినెట్ లో ఆమోదింపజేసి ఆర్డినెన్స్ బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్ వద్దకుపంపించడంశుభపరిణామమని గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకు మించి ఉన్న బడుగు, బలహీనవర్గాలఅభ్యర్థులు పోటీచేసేందుకువీలుంటుందని వ్యాఖ్యానించారు. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించేందుకు స్థానిక ఎన్నికల్లో ఇద్దరుపిల్లనిబంధనలను అమల్లోకితెచ్చిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2018లో పంచాయతీరాజ్ చట్టం సవరణలో ఇద్దరు పిల్లల నిబంధనను కెసిఆర్ ప్రభుత్వం పరిగణలోకితీసుకోకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిబంధనను ఎత్తివేసే యోచన చేయడంఅభినందనీయమని,ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మామిడిపల్లి విజయ ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.



## గోవర్ధన్ రెడ్డి స్వగృహంలో సుదర్శన హోమం


**టీ మీడియా, అక్టోబర్ 24, మేడ్చల్ :**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్వగృహంలో సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. లలితా నరసింహారెడ్డి, సంధ్య గోవర్ధన్ రెడ్డి, దీపా నరేందర్ రెడ్డి, రాధిక మధుసూదన్ రెడ్డి దంపతులు హోమంలో పాల్గొని దేవతలను ఆరాధించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హోమం అనంతరం అర్చకులకు సత్కారం చేసి ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రజల శ్రేయస్సు, సమాజాభివృద్ధి కోసం ప్రార్థించారు.

## శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

**టీ మీడియా,అక్టోబర్ 24,వెల్గటూర్:**

మండలంలోని రాంనూర్ గ్రామానికి చెందిన బిధరి శ్రీకాంత్ గొల్లపల్లి మండలం గోవిందపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా,విషయం తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శ్రీకాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన శ్రీకాంత్ ఆత్మకు శాంతి కలగాలని తన కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహాయ సహకారాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని మృతుని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లోకాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల అధ్యక్షుడు తాటిపత్రి శైలందర్ రెడ్డి, నాయకులు జితేందర్ రెడ్డి, కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్బందులు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- శాసనసభ్యులు విజయరమణ రావు

**టీ మీడియా, అక్టోబర్ 24, ఓదెల:**

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఓదెల మండలం గుండ్లపల్లి, కనగర్తి, పిట్టలఎల్లయ్యపల్లి, హరిపురం గ్రామాల్లో సింగిల్ విండో ,ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, నిరంతర విద్యుత్తోపాటు దళారులను ఆశ్రయించి రైతులు మోసపోకుండా ఉండేందుకు వారు పండించిన పంటలను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటున్నామని, తమ ప్రభుత్వం ప్రజా పాలనకు ఇది నిదర్శనమన్నారు.



ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా ధాన్యం కొనుగోలు డబ్బులు వెంటనే ఖాతాల్లో జమచేస్తారని, సన్న వడ్ల బోనస్ సైతం రైతులకు చెల్లింపు జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి నానా అవస్థలు పడేవారన్నారు. కటింగ్ ల పేరుతో రైతులను దోచుకున్నారని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులు పండించిన ప్రతీ పంటను ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేస్తుందన్నారు. రైతులను దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు ధాన్యం అమ్మాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు , సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు,మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రైతులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్కా మరకలను శుభ్రం చేయడానికి రూ.1,200 కోట్లు

(మొదటిపేజీ తరువాయి...)

ప్రతిరోజూ ప్రతి స్టేషన్, రైలును శుభ్రం చేయడానికి రైల్వే శాఖ కోట్లాది రూపాయల డబ్బు ఖర్చు చేస్తుందట. సామాన్య ప్రజల అనారోగ్యకరమైన అలవాట్లు రైల్వే శాఖ డబ్బు, వనరులను వృధా చేయడమే కాకుండా, తీవ్రమైన సామాజిక, ఆరోగ్య సమస్యను కూడా పెంచుతుంది. ఇటీవల భారత రైల్వే విడుదల చేసిన నివేదిక ప్రకారం, గుట్కా, పాన్ మసాలా మరకలను శుభ్రం చేయడానికి ఏటా సుమారు రూ.1,200 కోట్లు ఖర్చు అవుతోంది. ఈ మొత్తం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వంటి ఆధునిక రైల్ నిర్మాణ ఖర్చుతో సమానం అంటున్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది గుట్కా తిని, ప్లాట్‌ఫామ్‌లపై, రైళ్ల లోపల ఉమ్మివేస్తున్నారు. ఇందులో కాటేచు ఉండటం వల్ల, మరకలను తొలగించడం చాలా కష్టం. దీనివల్ల ప్రతి సంవత్సరం లక్షల లీటర్ల నీరు కూడా వృధా అవుతుంది.



**బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడం నిషేధం**

రైల్వే స్టేషన్ లేదా బస్ స్టాండ్ అయినా ఏదైనా బహిరంగ ప్రదేశంలో గుట్కా లేదా పాన్ మసాలా తిన్న తర్వాత ఉమ్మివేయడం దేశవ్యాప్తంగా నిషేధించబడింది. అంతేకాకుండా, బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేస్తే రూ. 500 జరిమానా విధించబడుతుంది. కానీ, ప్రజలు మాత్రం ఈ తప్పును సరి చేసుకోవడం లేదు. వారి ఇటువంటి అలవాటు కారణంగా రైళ్లు, ప్లాట్‌ఫారమ్‌లు మురికిగా మారడమే కాకుండా, ప్రయాణీకులకు తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాన్ని కూడా కలిగిస్తాయి. ఫలితంగా రైల్వేలు నిరంతరం ఈ మరకలను తొలగించేందుకు ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తోంది. గుట్కా, పాన్ మసాలా మరకలను శుభ్రం చేయడానికి భారత రైల్వేలు ఏటా రూ.1,200 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తుందని ఈ విషయం తెలిసిన వర్గాలు చెబుతున్నాయి. ఈ డబ్బుతో 10 వందే భారత్ రైళ్లను నిర్మించవచ్చునని అంటున్నారు. ప్రజలలో అవగాహన లేకపోవడం వల్ల, ఇది రైల్వేలు, ఇతర ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడమే కాకుండా వర్షాకాలంలో తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుందని నిపుణులు అంటున్నారు. అంతేకాకుండా, ఇది సామాజిక బాధ్యత గురించి కూడా ప్రశ్నలను లేవనెత్తుతుంది. ఎందుకంటే అలాంటి వ్యక్తులు విదేశాలలో కూడా తమ తప్పుడు పనులు చేస్తూనే ఉంటారు. దాంతో మన దేశ ఖ్యాతిని కూడా దెబ్బతీస్తారని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే గుట్కా, పాన్ మసాలా ఉమ్మివేయడానికి ప్రత్యేకమైన బయోడిగ్రేడబుల్ పౌచ్‌లను ప్రవేశపెట్టింది రైల్వే. ఇప్పటివరకు, ఈ పౌచ్‌లను దేశవ్యాప్తంగా 42 స్టేషన్లలో ఏర్పాటు చేశారు. వీటి ధర రూ.5 నుండి రూ.10 వరకు ఉంటుంది. ఈ పౌచ్‌లను గుట్కా, పాన్ మసాలాను ఉమ్మివేయడానికి ఉపయోగించవచ్చు. ఉమ్మి పాన్ మసాలా ఘనపదార్థంగా మారుతుంది. నేలపై విసిరినప్పుడు, వాటిలోని విత్తనాలు కొత్త మొక్కగా పెరుగుతాయి. రైల్వేల ఈ చొరవ ఆస్తిని శుభ్రంగా ఉంచడమే కాకుండా చెట్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తుంది.

## వాళ్లిద్దరూ చేసిన సాయం మరవలేనిది!

**టి మీడియా, అక్టోబర్ 24, హైదరాబాద్:**



కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో మరింత ప్రాణ నష్టం కాకుండా ఉండటంలో ఇద్దరు తమవంతుగా సాయం చేశారు. వారిలో ఓ మహిళ బస్సు ప్రమాదం గురించి కర్నూలు ఎస్పీకి సమాచారం అందించగా.. అంబులెన్స్ కోసం చూడకుండా బస్సులో నుంచి బయటపడిన వారిని తన వాహనంలోనే ఆస్పత్రికి తరలించి ప్రాణాలను కాపాడారు. పుట్టపర్తి దర్శనానికి వెళ్లి హైదరాబాద్ తిరిగొస్తున్న క్రమంలో కర్నూలు వద్ద జరిగిన బస్సు యాక్సిడెంట్‌ను హైమ చూశారు. ఆమె దగ్గరకు వెళ్లే సరికి బస్సు మంటల్లో తగులబడుతుంది. బస్సులో నుంచి అద్దాలు పగులకొట్టుకుని బయటకు దూకేసిన పలువురు తమ వారిని తలచుకుంటూ రోదిస్తు ఉన్నారు. అయితే అప్పటికీ పోలీసులు కానీ.. ఫైర్ సిబ్బంది కానీ ఎవరూ అక్కడకు రాలేదు. దీంతో వెంటనే ఆమె పోలీసులకు సమాచారం అందించింది. తన కాంటాక్ట్స్‌లో కర్నూలు ఎస్పీ నంబర్ ఉండటంతో ఆయనకు కాల్ చేసి ప్రమాద తీవ్రతను వివరించింది. అలాగే ప్రమాదానికి సంబంధించిన వీడియోను పంపించింది. దీంతో ప్రమాద తీవ్రతను గుర్తించిన కర్నూలు ఎస్పీ.. రూరల్ సీఐ, ఇతర పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఆ తర్వాత కాసేపటికే పోలీసు సిబ్బంది, ఫైర్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలను చేపట్టారు. అప్పటికే ఓ వ్యక్తి ఆరుగురిని ప్రైవేటు వాహనంలో ఆస్పత్రికి తరలించగా.. పోలీసు సిబ్బంది ఐదుగురిని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. హిందూపురం నుంచి నంద్యాలకు తన సోదరుడిని కలిసేందుకు వెళ్తున్న ఓ యువకుడు ఈ బస్సు ప్రమాదాన్ని గమనించాడు. మంటలు భారీగా ఎగిసిపడుతుండటంతో బస్సులోని ఎవరినీ కాపాడే పరిస్థితి లేకుండా ఉంది. అదే సమయంలో కొంతమంది బస్సు అద్దాలను పగులకొట్టుకుని బయటకు వచ్చారు. బస్సులో నుంచి దూకడంతో వాళ్ల తలలకు, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన ఆ యువకుడు అంబులెన్స్ వచ్చేదాకా చూడకుండా తన కారులో ఆరుగురిని ఆస్పత్రికి తరలించారు. దీంతో వారు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఇలా ప్రమాద సమయంలో తమవంతు సాయం చేసిన వీరిని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ఆ ఇద్దరితో పాటు ఆపదలో ఆదుకున్న ప్రతి ఒక్కరికీ హ్యాట్సాఫ్ చెబుతున్నారు.

# వాష్ రూమ్ కోసం ఆపారేమో అనుకున్నా...

## తీరా చూస్తే పెద్ద ఎత్తున మంటలు'

- ప్రమాదం తీరును వివరించిన ప్రయాణికుడు

**టి మీడియా, అక్టోబర్ 24,కర్నూలు :**
ఏపీలోని కర్నూలు జిల్లాలో వేమూరి కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఘోర ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగి, 19 మందికి పైగా సజీవ దహనమయ్యారు. ఈ ప్రమాదంలో ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుంచి కిందకు దూకి కొంతమంది తమ ప్రాణాలను కాపాడుకున్నారు.

**ఒక్కసారిగా పెద్ద శబ్దం వినిపించింది**
ప్రాణాలతో బయటపడిన ప్రయాణికుడు ఆకాశ్ అనే వ్యక్తి ప్రమాదం జరిగిన తీరును వివరించారు. తాను దీపావళి పండుగకు హైదరాబాద్ వచ్చి తిరిగి బెంగళూరు వెళ్లేందుకు బస్సు ఎక్కినట్లుగా చెప్పారు. బస్సులో ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చిందని తెలిపారు. హఠాత్తుగా ఏం జరిగిందని లేచి చూడగా, కొంతమంది కిందకు దిగుతున్నారని, వాష్?రూమ్? కోసం ఆపారేమోనని అనుకున్నానన్నారు. చూస్తుండగానే పెద్దఎత్తున మంటలు వచ్చాయని వివరించారు. దీంతో వెంటనే బస్సు అద్దాన్ని పగులగొట్టి బయటకు దూకేశానని ప్రయాణికుడు వివరించారు. తనతో పాటు బస్సులో నుంచి మరో ఇద్దరు ప్రయాణికులు బయటకు దూకారని చెప్పారు.బస్సులో ఉండగా పెద్ద శబ్దం వచ్చింది. దీంతో ఏం జరిగిందోనని లేచాను. అప్పటికే కొంతమంది బస్? కిందికి దిగుతున్నారు. వాష్? రూమ్ కోసం ఆపారేమో



అనుకున్నాను. తీరా చూసేసరికి బస్సు ముందు భాగంలో మంటలు వచ్చాయి. క్షణాల్లోనే అంతటా వ్యాపించాయి. దట్టమైన పొగలు కమ్ముకున్నాయి.
బస్సులో ఏం కనిపించలేదు. మాతో పాటు వచ్చిన ఓ ప్రయాణికుడు విండోను పగులగొట్టడంతో కిందకు దూకేశాం. ఘటన జరిగినప్పుడు సుమారు 3-3.30 అవుతుంది."- హారిక, ప్రయాణికురాలు

### విలపిస్తున్న బాధితుల కుటుంబ సభ్యులు

ఘోర బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. దీపావళి పండుగ ఆనందంగా జరుపుకొని తిరిగి వెళ్తున్న క్రమంలో ఇలా జరగడం దారుణమని వారు వాపోతున్నారు. ప్రమాద ఘటనతో ఒక్కసారిగా రెండు రాష్ట్రాల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల్లో తెలంగాణ వాసులు కూడా ఉన్నారు. మరోవైపు ఏపీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు సహాయక చర్యలను ముమ్మరం చేశాయి. సమాచారమందుకున్న వెంటనే ప్రభుత్వం అవసరమైన చర్యలను చేపట్టింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు సాయం అందించేందుకు హెల్ప్?లైన్ సెంటర్లను కూడా ఏర్పాటు చేశారు. గద్వాల్ కలెక్టరేట్?లో కంట్రోల్? రూంను ఏర్పాటు చేశారు.

### ఓవర్ స్పీడ్ నియంత్రణకు కమిటీ

కర్నూలు బస్సు ప్రమాదం నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్? అయ్యింది. దీనిపై సమగ్ర విచారణ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బస్సు ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించామని వెల్లడించారు. అవసరమైన సహాయచర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేట్ బస్సుల వేగ నియంత్రణకు చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. తెలంగాణ, ఏపీ, కర్ణాటక మంత్రుల సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. బస్సుల్లో భద్రతా చర్యలపై నిర్ణయాలు తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వివరించారు. బస్సుల ఓవర్ స్పీడ్ నియంత్రణకు కమిటీ వేస్తామన్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ మధ్య అనారోగ్యకర పోటీ ఉందని, దాన్ని నివారిస్తామని తెలిపారు.




## జూబ్లీహిల్స్ బరిలో 58 మంది

- నియోజకవర్గ చరిత్రలో తొలిసారి

**టి మీడియా, అక్టోబర్ 24, హైదరాబాద్ :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం అధికారికంగా ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, 81 మంది అభ్యర్థులు అర్హత పొందినట్లు పేర్కొన్నారు. వీరిలో ఇవాళ వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో పోటీలో 58 మంది మాత్రమే ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ వెల్లడించారు.

**నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి..**
ఇక ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014లో 21 మంది, 2018లో 18 మంది పోటీ పడ్డారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 19 మంది పోటీ పడ్డారు. ఈ 19 మందిలో బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన మాగంటి గోపీనాథ్ గెలుపొంది వరుసగా రెండోసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు.

**భారీగా నామినేషన్లు ఎందుకంటే..?**
అధికార కాంగ్రెస్ పార్టీని ఓడించడమే లక్ష్యంగా ఫార్మాసిటీ, ట్రిపుల్ఆర్ బాధితులు, నిరుద్యోగులతోపాటు వివిధ వర్గాలకు చెందిన కాంగ్రెస్ బాధితులు భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, అందులో సగానికిపైగా నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించడంతో వారంతా ఆందోళనకు దిగారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికకు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీకి చెందిన అభ్యర్థులతోపాటు వివిధ వర్గాలకు చెందిన 211 మంది అభ్యర్థులు మొత్తంగా 321 నామినేషన్లను దాఖలు చేశారు. బుధవారం ఉదయం ప్రారంభమైన నామినేషన్ల పరిశీలన గురువారం తెల్లవారుజామున 3 గంటల దాకా కొనసాగింది. మొత్తం 321 నామినేషన్లను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి.. 186 నామినేషన్లను తిరస్కరించారు. మిగిలిన 135 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు తేల్చారు. నామినేషన్ల పరిశీలన అనంతరం 130 మందికి చెందిన నామినేషన్లను వివిధ కారణాలతో తిరస్కరించగా, 81 మంది అభ్యర్థుల నామినేషన్లకు ఆమోదం తెలిపారు.

## పాము కాటుతో డిగ్రీ విద్యార్థిని మృతి

**టి మీడియా, అక్టోబర్ 24, ఓదెల:**
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో దీపావళి సెలవులు కావడంతో ఇంటికి వచ్చిన డిగ్రీ విద్యార్థిని పాముకాటుకు గురై మృతి చెందిన విషాద ఘటన రూపు నారాయణపేట గ్రామంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్రం అక్షిత(18) అనే డిగ్రీ విద్యార్థినికి శుక్రవారం పాముకాటుకు గురై మృత్యువాత పడింది. అక్షిత సుల్తానాబాద్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల డిగ్రీ కాలేజీలో చదువుతోంది. దీపావళి పండుగ సందర్భంగా సెలవులు కావడంతో ఇంటికి వచ్చింది. శుక్రవారం కాలేజీకి పోతా అంటే తల్లి శుక్రవారం రోజు ఎందుకు వద్దు అనడంతో ఇంటి వద్దనే ఉండిపోయింది. తండ్రి శ్రీనివాస్ దివ్యాంగుడు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో తల్లి కోమల కూలీ చేస్తేనే కుటుంబ పోషణ సాగుతుంది. దీంతో బిడ్డను ఇంటి వద్ద ఉంచి



తల్లి పత్తి పంటను ఏరెందుకు కూలికి వెళ్ళింది. ఇంటి వద్ద అక్షిత కుర్చీలో కూర్చొని హెూంవర్క్ చేసుకుంటుండగా పాము కాలుకు కాటు వేసింది. దీంతో వెంటనే తేరుకుని తనను ఏదో కుట్టిందని అరవడంతో ఇంటి పరిసర ప్రాంత ప్రజలు పరిగెత్తుకు వచ్చి చూడగా కుర్చీ కింద పాము ఉన్నట్లు గుర్తించారు. పామును కొడదామని లోపే అక్కడి నుంచి పారిపోయింది. విషయం తల్లికి ఫోన్ ద్వారా తెలియజేయడంతో ఇంటికి వచ్చి అక్షితను మొదటగా తీసుకువెళ్లి అక్కడి నుంచి 108 ఆంబులెన్స్‌లో కరీంనగర్‌కు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. డిగ్రీ విద్యార్థి పాముకాటుతో మృతి చెందిన ఘటన గ్రామంలో విషాదం నింపింది. కాగా తల్లి, కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు గ్రామస్తులను కంటతడి పెట్టించింది. శ్రీనివాస్ గౌడ్, కోమల దంపతులకు ఇద్దరు కూతుళ్లు కాగా అక్షిత పెద్దది. ఈ మేరకు పోత్కపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రైవేటు ట్రావెల్స్‌కి మంత్రి హెచ్చరికలు

(మొదటిపేజీ తరువాయి..)
నుంచి బెంగళూరు వెళ్లేవారు ప్రైవేటు ట్రావెల్స్?లో వెళితే వేగంగా వెళ్లవచ్చని ప్రయాణాలు చేస్తున్నారని చెప్పారు. బస్సులు అర్ధరాత్రి బయలుదేరడం అక్కడికి ఉదయంలోపు చేరుకునేటువంటి పోటీ ప్రైవేటు ట్రావెల్స్? మధ్య నెలకొందన్నారు.

**తిరుమల ఘాట్ రోడ్డుపై ప్రవేశాల మాదిరిగా టైమింగ్స్**
వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్? నుంచి ఔటింగ్?, ఇతర రాష్ట్రాల్లో ప్రవేశానికి సంబంధించిన టైమింగ్, నియమనిబంధనలు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని మంత్రి పొన్నం తెలిపారు. తిరుమలలో ఘాట్? రోడ్డు ఎక్కాలంటే ఉన్నటువంటి నియమనిబంధనలు మాదిరిగా రూల్స్? తెచ్చేందుకు ఏపీ, తెలంగాణ, కర్ణాటక రవాణాశాఖ అధికారులతో మాట్లాడి నిబంధనలు తీసుకువస్తామని చెప్పారు.

## బస్సుల్లో తరచూ అగ్నిప్రమాదాలు

- 3 రోజుల వ్యవధిలోనే మూడు ప్రమాదాలు
- స్కూల్ బస్, పెళ్లి బస్సు, తాజాగా మరో ఘోరం

**టి మీడియా, అక్టోబర్ 24,హైదరాబాద్ బ్యూరో:**
'బస్సులో మంటలు వ్యాపించి ప్రయాణికులు సజీవ దహనమయ్యారు' అనే వార్తలు తరచూ వినిపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఉరుకులు పరుగుల జీవితంలో బస్సులో సేదదీరుతూ గమ్యస్థానాన్ని చేరాలనుకునే సుదూర ప్రయాణికులు, ఊహించని ప్రమాదాల్లో శాశ్వత నిద్రలోకి వెళ్లడం ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించి వేస్తోంది.కార్లు, ద్విచక్ర వాహనాలు, ఇతర ప్రైవేటు వాహనాలతో పోలిస్తే బస్సుల్లో ప్రయాణం సురక్షితం. బస్సులు రోడ్డు ప్రమాదానికి గురైనా ప్రాణ నష్టం అత్యంత తక్కువగా ఉంటుంది. కానీ అదే అగ్ని ప్రమాదానికి గురైన సందర్భాల్లో మాత్రం ప్రాణ నష్టం ఊహకు అందడం లేదు. అసలు బస్సుల్లో అగ్నిప్రమాదాలు జరగడానికి ముఖ్య కారణాలేంటి? మంటలు శరవేగంగా వ్యాపించడానికి కారణాలేంటి? ప్రయాణికులు తేరుకునేలోగానే అగ్ని కీలలు వారిని ఏవిధంగా ముంచెత్తుతాయి? అనే సందేహాలను నివృత్తి చేసే ప్రయత్నమే ఈ కథనం ముఖ్య ఉద్దేశం.



**మంటలు వ్యాపించడానికి కారణాలు**
మండే పదార్థాలు ఆయిల్, ప్లాస్టిక్ భాగాలు, రెగ్జిన్, దూది లాంటి మెటీరియల్?తో సీట్లను తయారు చేస్తారు. ఇవి తేలికగా మంటలు అంటుకుని త్వరగా వ్యాపించేందుకు కారణమవుతాయి.

**ఫ్యూయల్ లీకేజీ**
రోడ్డు ప్రమాదాల్లో బస్సుల్లోని ఆయిల్ ట్యాంకు, పెట్రోల్, డీజిల్ సరఫరా చేసే పైపులు దెబ్బతిని లీకవుతుంటాయి. దీంతో అప్పటికే వేడిగా ఉన్న ఇంజిన్ భాగాలపై ఇంధనం పడి మంటలు చెలరేగుతుంటాయి.

**విద్యుత్ షార్ట్ సర్క్యూట్**
టీవీ, బల్బులు, ఫ్యాన్లు, ఏసీ లాంటి విద్యుత్ ఆధారిత పరికరాలు ఎక్కువగా ఉంటాయి. నాణ్యత లేని వైరింగ్ వాడకం వల్ల కూడా షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగేందుకు అవకాశం ఉంటుంది.

**అధిక వేడి**
షార్ట్ సర్క్యూట్ తర్వాత ఎక్కువ బస్సు ప్రమాదాలు ఇంజిన్ వేడి కారణంగా జరుగుతుంటాయని సంబంధిత నిపుణులు చెబుతున్నారు. ఇంజిన్ భాగాల వేడి కారణంగా డీజిల్, పెట్రోల్? లీకై మంటలు అంటుకుని బస్సు మొత్తాన్ని దహనం చేస్తాయని చెబుతుంటారు.

**గాలి తీవ్రత**
బస్సుల లోపలి భాగంలో గాలి వేగం ఎక్కువగా ఉంటుంది. అనుకోకుండా ఫైర్ చెలరేగినపుడు ఈ గాలి మంటలను మరింతగా వ్యాప్తి చేయడంలో ఉపకరిస్తుంది.

**నెల రోజుల లో జరిగిన ప్రమాదాలు**
సెప్టెంబర్ 26వ తేదీన హైదరాబాద్ నగరం నుంచి నుంచి విజయవాడ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. మియాపూర్ నుంచి బయల్దేరిన బస్సు ఎస్సార్ నగర్ జంక్షన్?లో ఉమేశ్ చంద్ర విగ్రహం వద్దకు రాగానే ఏసీ నుంచి మంటలు వ్యాపించాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నెల 22న హైదరాబాద్ నగరంలోని నాదర్?గుల్?లోని ఓ ప్రైవేటు స్కూల్ బస్సులో మంటలు వ్యాపించాయి. పొగలు రావడంతో అప్రమత్తమైన డ్రైవర్, బస్సును ఆపి దిగిపోయాడు. ఆ తర్వాత బస్సు పూర్తిగా దగ్ధమైంది. విద్యార్థులను ఇళ్ల వద్ద దింపి వెళ్తుండగా కాటేదాన్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. తాజాగా ఈ నెల 24వ తేదీన హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కర్నూలు శివారులో ఘోర అగ్ని ప్రమాదానికి గురైంది. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. 12 మంది ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 44 మంది ప్రయాణికులు ఉన్నట్లుగా తెలిసింది. వెనక నుంచి వచ్చిన బైక్ బస్సును ఢీకొట్టిందని, కిందకు దూసుకెళ్లి డీజిల్ ట్యాంకును ఢీకొట్టడంతో మంటలు చెలరేగినట్లుగా ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

**ప్రమాద ఘటనలకు కారణలివే**
ఇంజిన్ అధిక వేడి, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, మండే పదార్థాలు, ఇంధన లీకేజీ వంటివి బస్సుల్లో అగ్ని ప్రమాదాలకు ప్రధాన కారణాలు.ఇక బస్సుల్లో మండే స్వభావం కలిగిన పదార్థాలతో తయారైన వస్తువులు అధికంగా ఉంటాయి.ప్రధానంగా పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనంతో పాటు ప్లాస్టిక్, రెగ్జిన్ కవర్ సీట్లు ఉంటాయి.ఈ పదార్థాలు గాలితో కలిసి త్వరగా మంటలు అంటుకుని, వేగంగా వ్యాప్తి చెందడానికి దోహదపడతాయి.బస్సులలో సరైన అగ్నిమాపక వ్యవస్థలు లేకపోవడం ప్రమాదాల తీవ్రతకు అద్దం పడుతోంది. అప్పటికప్పుడు మంటలు ఆర్పేందుకు తగిన వ్యవస్థ లేకపోవడం ప్రాణ నష్టానికి దారి తీస్తోంది.

**ఇరుకైన స్థలం**
బస్సులో సీట్లు మినహాయిస్తే చాలా తక్కువ స్థలం ఉంటుంది. మంటలు అంటుకున్న సమయంలో భరించలేని వేడి, పొగ ఊపిరి ఆడనివ్వకుండా చేస్తుంది. విష వాయువులు త్వరగా వ్యాపించి, ప్రయాణికులు తప్పించుకోవడానికి చాలా తక్కువ టైం ఉంటుంది.

**కిటికీలు, డోర్లు మూసుకుపోవడం**
ప్రమాదం జరిగిన తర్వాత బస్సు భాగాలు దెబ్బతింటాయి. దీంతో ఎమర్జెన్సీ మార్గాలు, కిటికీలు దెబ్బతిని తెరుచుకునే అవకాశం ఉండదు. దీంతో ప్రయాణికులు తొందరగా బయటకు వెళ్లే మార్గాల్లేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు.

**తక్షణ వ్యవస్థలు లేకపోవడం**
భవనాలు, వాణిజ్య సముదాయాల్లో మంటలు చెలరేగినప్పుడు మంటలు ఆర్పేందుకు ప్రత్యేక వ్యవస్థ ఉంటుంది. అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పైపులు ఉంటాయి. బయట నుంచి మంటలు ఆర్పే వాయువులను పంపించడం ద్వారా మంటలను నియంత్రించవచ్చు. కానీ, బస్సుల్లో మంటలు ఆర్పేందుకు ప్రత్యేక వ్యవస్థలేమీ లేవు.

## భారత్ ట్యాక్సీ

- త్వరలో సేవలు ప్రారంభం!
- ప్రైవేట్ సంస్థలకు సవాల్

**టి మీడియా, అక్టోబర్ 24, ఢిల్లీ బ్యూరో:**
ప్రజా రవాణాలో రాజ్యమేలుతున్న ఓలా, ఉబర్ వంటి సంస్థలకు పోటీగా కేంద్రం భారత్ ట్యాక్సీని డ్రైవర్లకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకురానుంది. దీన్ని కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ, నేషనల్ ఇ-గవర్నెన్స్ డివిజన్ అభివృద్ధి చేసింది. పైలట్ ప్రాజెక్ట్ కింద దిల్లీలో నవంబర్ నుంచి ఈ సేవలు ప్రారంభంకానున్నాయి. మొదట భారత్ ట్యాక్సీ ద్వారా సొంతవాహనాలు కలిగిన 650 మంది డ్రైవర్లు దేశ రాజధానిలో ఈ సేవలు అందించనున్నారు. అనంతరం ఈ సేవలు ఇతర ప్రధాన నగరాలకు విస్తరించనుంది. ప్రైవేట్ సంస్థల యాప్ అధారిత ట్యాక్సీ సర్వీసులపై కొన్ని ఏళ్లుగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ధరలు, క్యాన్సిలేషన్లతో పాటు తమ ఆదాయం నుంచి కంపెనీలు 25 శాతం వరకు కమీషన్ తీసుకోవడంపై చాలా మంది డ్రైవర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వీటన్నింటికీ సమాధానంగా కేంద్రం తీసుకువస్తున్న ఈ భారత్ ట్యాక్సీలో



నమోదుకు డ్రైవర్లు ఎలాంటి కమీషన్ చెల్లించాల్సిన అవసరంలేదు. మెంబర్‌షిప్ కింద స్వల్ప మొత్తం ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. అయితే ఈ సేవల ద్వారా డ్రైవర్లు తమ సంపాదనలో ఎక్కువ వాటాను నిలుపుకోవడానికి వీలు కల్పిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అదేవిధంగా 2026 మార్చి నాటికి మెట్రో నగరాల్లో ఈ భారత్ ట్యాక్సీ సేవలు అందుబాటులో తీసుకురావలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రారంభ దశలో దేశవ్యాప్తంగా దాదాపు 5000 మంది పురుష, మహిళా డ్రైవర్లను ఇందులో భాగస్వామ్యం చేయనుంది.ముంబయి, పుణే, భోపాల్?, లఖ్?నవూ, జైపూర్?తో సహా 20 నగరాల్లో కూడా ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు 2030 నాటికి సుమారు లక్షమంది డ్రైవర్లను ఈ ప్లాట్?ఫామ్?లో భాగం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే భారత్? టాక్సీ, ప్రైవేటు యాజమాన్యంలోని కార్పొరేషన్?గా కాకుండా సహకార సంస్థగా పనిచేస్తుంది. ఈ సేవలను సహకార్? టాక్సీ కోఆపరేటీవ్? లిమిటెడ్? నిర్వహిస్తుంది.

**డ్రైవర్లకు మేలు!**
ఈ సహకార్ ట్యాక్సీని గతంలోనే కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించారు. సహకార సంఘాల మాదిరిగా ఇది పనిచేస్తుందని, ఇందులో నమోదు చేసుకున్న డ్రైవర్లకు మేలు చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. టూవీలర్, ఆటోలు, ఫోర్ వీలర్లు సహకార్ ట్యాక్సీలో భాగంగా సేవలందిస్తాయని ఆయన చెప్పారు. ఇందులోని లాభాలన్నీ ఏ ఒక్క కంపెనీకో పరిమితం కాకుండా డ్రైవర్లకు లబ్ధి చేకూరుతుందని మంత్రి వివరించారు.

**ఈ సేవను ఎలా ఉపయోగించాలి?**
ఈ సేవను ఉపయోగించడం ఓలా, ఉబర్ యాప్‌ను ఉపయోగించినంత సులభం. ముందుగా ఆండ్రాయిడ్ వినియోగదారులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి "భారత్ టాక్సీ" యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఐఫోన్ వినియోగదారులు ఆపిల్ స్టోర్ నుంచి దీన్ని ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇది హిందీ, ఇంగ్లీష్, గుజరాతీ, మరాఠీ భాషల్లో అందుబాటులో ఉండనుంది.